విశాలాంధ్ర

రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఈ రాష్ట్రానికి జగన్ రూపంలో దరిద్రం నాలుగేళ్ల కిందట పట్టిందని, జగన్ అనే శని రాష్ట్రానికి వదలాలంటే ప్రతి టీడీపీ కార్యకర్త శక్తివంచన లేకుండా పని చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం మండల పరిధిలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా అక్కుపల్లిలో జీడి రైతులతో ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అవగాహన లేని వ్యక్తి జగన్ అధికారంలోకి వచ్చి వ్యవస్థలను పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆందోళన వ్యక్తం చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ను కాదని జగన్‌కు అధికారం ఇచ్చామని ఇప్పుడు ప్రజలు పశ్చాత్తాపం పడుతున్నారు అన్నారు. చంద్రబాబు సమర్థ నాయకత్వం వలనే తిత్లీ వంటి ప్రకృతి విలయం అతలాకుతలం చేసినా 20 రోజుల్లోనే ఈ ప్రాంతంలో మామూలు పరిస్థితులు తీసుకొచ్చారని గుర్తు చేసారు. ఇక్కడ ఒక మంత్రి ఉన్నాడు. అతడికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు. జీడి పిక్కలు ధర అమాంతం రూ. 7 వేలకు పడిపోతే ఈ మంత్రికి సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. సిఎం కి ఉత్తరం రాసానని చెప్పుకుంటున్నాడు. ఆ ఉత్తరానికి అతీగతీ లేదు. నేను మంత్రి గా ఉన్నప్పుడు వరిలో సుడిదోమ తీవ్ర నష్టం కలిగిస్తే అప్పటి సిఎం చంద్రబాబు ను ఒప్పించి రూ. 27 కోట్లు తీసుకొచ్చి రైతులను ఆదుకున్నానని గుర్తు చేసారు. ఈ మంత్రి పొద్దున లేస్తే ఎవరిని తిట్టాలని, ఏ భూములు ఆక్రమించుకోవాలి, ఏ కొండలు కొల్లగొట్టాలనే ధ్యాస తప్ప రైతుల సమస్యలు పట్టవు అన్నారు. ఈ మంత్రి వచ్చే ఎన్నికల్లో కర్ర కాల్చి గట్టిగా వాత పెట్టాలని అని కోరారు. జీడి రైతుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. వాలంటీర్లు తో వ్యక్తిగత డేటా చౌర్యం చేసి ఈ ప్రభుత్వం దిగేలోగా ప్రజల ఆస్తులు కొట్టేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. అంతకు ముందు బెండిగేటు హుదూద్ ఇళ్ల వద్ద టీడీపీ అధికారంలోకి వస్తే అర్హులకు ఇస్తామని సెల్ఫీ ఛాలెంజ్ చేసారు. వజ్రపుకొత్తూరు, బాతుపురం, అక్కుపల్లిలోని ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కె. రామ్మోహన్ నాయుడు, టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు కూన రవికుమార్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, కలమట వెంకటరమణ, మాజీ ఎంపీపీ జి. వసంతస్వామి, పీరుకట్ల విఠల్, టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, పుచ్చ ఈశ్వరరావు, బి.శశిభూషణ్, మల్లా సూర్యం, బద్ద నాగరాజు, మరడ దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కు వ్యవస్థల మీద అవగాహన లేదు : చింతాడ రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : నాయకునిగా ఎదగాలంటే పరిపాలనా వ్యవస్థలు అన్నింటిపైనా అవగాహన ఉండాలని పవన్ కళ్యాణ్ కు వ్యవస్థలపై అటువంటి అవగాహన లేదు అని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్ చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు.ఆదివారం స్థానిక జగనన్న ప్రజాసేవా కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థ గురించి చాలా చులకనగా మాట్లాడారు వారు హ్యూమన్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్నరని పవన్ వ్యాఖ్యా నించటం ఆయన భాధ్యతా రాహిత్యం అని అన్నారు. వాలంటీర్లు గత నాలుగేళ్ళుగా ప్రజలకు అనేక సేవలు అందించారని వృద్ధులకు, వికలాంగులకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని, వారిని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని వివరించారు. కరోనా సమయంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లో విలాసాలు అనుభవిస్తూ ఇంట్లో దాక్కుంటే, ప్రతి ఒక్క వాలంటీర్ ప్రాణాలకు తెగించి ప్రజల మధ్యన సేవలందించారని తెలిపారు. వాలంటీర్లు ప్రజల యొక్క డాటాని అసాంఘిక శక్తులకు అందిస్తున్నారని పవన్ కల్యాణ్ అన్నారని, నిజంగా ప్రభుత్వం ప్రజల డాటా ను ఎవరికైనా అందించాలనుకుంటే నేరుగా సియం డాష్ బోర్డ్ నుంచే అందించ వచ్చని, రాష్ట్రంలో ప్రతివివరము రాష్ట్ర సచివాలయం లో కేంద్రీకృతమై ఉంటుందని, అలాంటిది ఇలా లక్షల మంది వాలంటీర్ల ద్వారా చేరవేయాల్సిన అవసరం ఏముందో పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని రవికుమార్ అన్నారు. ప్రజల వివరాలు మొబైల్ నెంబర్‌తో అందుబాటులో ఉన్నాయని, మొబైల్ నెంబర్ తో మన యొక్క వ్యక్తిగత వివరాలు అన్నీ అనుసంధానించబడ్డాయని అటువంటి మొబైల్ నెంబరును మనం షాపింగ్ చేసిన ప్రతీసారి మనం బయటకు అందిస్తు న్నామని ఈ విషయం పై పవన్ కళ్యాణ్ కు అవగా హన లేదు అని రవికుమార్ అన్నారు. వాలంటరీ వ్యవస్థపై చంద్రబాబు విషం కక్కే వారని, ప్రజల నుండి వ్యతిరేకత రావడంతో ఇప్పుడు ఆ స్క్రిప్ట్ ని పవన్ కల్యాన్‌కి ఇచ్చి చంద్రబాబు చదివి స్తున్నారని ఆ ప్రకటనలో విమర్శించారు.

తల్లిదండ్రులు కష్ట ఫలితమే... మీ విజయం

- ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : పోలీసు సిబ్బంది పిల్లలు విజయం వెనుక వారి తల్లిదండ్రులు కష్టం ఉంటుందని, విద్యార్థి దశలో విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక హితవు పలికారు. పోలీస్ సిబ్బంది పిల్లలు అత్యంత మార్కులతో మంచి ర్యాంకులు సాధించి నప్పుడే తల్లిదండ్రులకు గౌరవం లభిస్తుందన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'మనఆణిముత్యాలు - 2023' పేరుతో టెన్త్ క్లాసులో 550 పైబడిన మార్కుల, ఇంటర్మీడియట్ 950 పైబడిన మార్కుల, నీట్, జెఈఈ (అడ్వాన్స్), బిట్స్, ఎంసెట్ తదితర విభాగాలలో మంచి మార్కులతో ఉత్తమ ర్యాంక్లు సాధించిన పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. 2022-23 సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 19 మందికి, ఇంటర్మీడియట్ విద్యార్థులు 12 మందికి, ఎంట్రన్స్ సెట్స్ లో 8 విద్యార్థులకు ఎంపిక చేసిన విద్యార్థులకు నగదు పురస్కారం తోపాటు ప్రతిభా పురస్కారాలు అందించి ఎస్పీ జి.ఆర్ రాధిక ప్రేత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీ కరణలో అనేక సవాళ్లను, ఒత్తిళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటు పోలీసు సిబ్బంది తమ కుటుంబ కోసం సమయం కేటాయించి పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుటలో పోలీస్ సిబ్బంది కృషి గర్వించదగ్గ విషయం అని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక పేర్కొన్నారు. సమాజంలో పోలీసు పిల్లలుకు ఓ ప్రేత్యేకత ఉంటుందని ఎస్పీ తెలిపారు. పోలీసు ఉద్యోగం ఓ గాజు భవనం లాంటిదని, చిన్న తప్పు చేసిన ప్రతిబింబంల చూపిస్తుందని కావున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో జీవితంకో మెలగాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. వచ్చిన మార్కులు, ర్యాంకులతో సంతృప్తి చెందక భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానంలో ప్రతి ఒక్కరూ ఉండాలని ఎస్పి ఆకాంక్షించారు. పోలీసు ఉద్యోగం 24 గంటలు అనునిత్యం ఎన్నో ఒత్తుడు ఎదుర్కొంటూ కుటుంబం, పిల్లలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతి స్థానం పొందడంలో తల్లిదండ్రులు పాత్ర చాలా గొప్పదని ఎస్పీ తెలిపారు. అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ మాట్లాడుతూ.. చదువుతు పాటు సంస్కారం గొప్పదని గుర్తించాలని హితువుపలికారు. విద్యార్థి దశలోనే నీతి, నిజాయితీ నడుచుకోవాలని పేర్కొన్నారు. పిల్లలు నైతిక విలువలు అలవర్చుకోవాలి. తల్లిదండ్రులును, గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన తెలిపారు. అదనపు ఎస్పీ, జె. తిపే స్వామి మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని కష్టపడి విజయం సాధించాలని, చదువుతున్న ప్రతి విద్యార్థి విజ్ఞానం పెంపొందించు కోవాలన్నారు. ర్యాంకులు సాధించిన పోలీసు సిబ్బంది పిల్లలుకు ప్రతిభా పురస్కారాలు అందించి జిల్లా ఎస్పీ, పోలీసు అసోసియేషన్ మా పిల్లల్లో మరింత ప్రోత్సాహం అందించారుని పిల్లలు తల్లిదండ్రులు సంతృప్తిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పీ వైశృతి డిఎస్పీ ఎస్.బాలరాజు, పోలీసు సంఘం కార్యవర్గ సభ్యులు కె రాధాకృష్ణ, కె అప్పన, జగదాంబ, భుజంగరావు, నర్సింగరావు కృష్ణము నాయుడు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : పంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపేట వేస్తున్నామని సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు అన్నారు. ఆదివారం గరుడ భద్ర పంచాయతీ పరిధిలో ఉన్న హరిజనపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన సి.సి. రోడ్ నిర్మాణానికి ఆమె భూమి పూజ చేసి పనులు ప్రారంభంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సహకారంతో పంచాయతీ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేయటం చాలా శుభ పరిణామం అని అన్నారు. పంచాయతీ పరిధిలో సిసి రోడ్ నిర్మాణం పవర్ బోర్లు ఏర్పాటు నిత్యము పారిశుధ్య పనులు వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం.పార్వతి, ఆర్ భాస్కర్ రావు, ఎస్.జగ్గారావు, ఎం.చంద్ర భూషణ్, ఎం.మల్లేసు, ఎం.కుర్మారావు, ఎస్.తారక్, జి.ధర్మారావు, ఎస్.సమ్మయ్య, ఆర్.రామారావు, ఎస్.హరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఐ.శ్రీకాంత్, ఎస్.సావిత్రి, జి.భాను, ఎస్.మోహినమ్మ తదితరులు పాల్గొన్నారు.

మీనామృతంతో నాణ్యమైన పంట లభ్యం

విశాలాంధ్ర - సోంపేట : మండలం పాలవలస పంచాయతీ, పాలవలస గ్రామంలో ప్రకృతివ్యవసాయ సిబ్బంది రైతుల చేత మీనామృతం ద్రావణాన్ని తయారు చేయించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్‌చార్జ్ కుమారి మాట్లాడుతూ ఈ ద్రావణం తయారీలో చేపల వ్యర్థాలు, బెల్లం ఉపయోగిస్తారన్నారు. ఇలా తయారు చేసుకున్న ద్రావణాన్ని పంటలపై పిచికారి చేయడం వలన పంట నాణ్యత పరిమాణం పెరిగి అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఐసిఆర్‌పి పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

శర వేగంగా గ్రావెల్ రోడ్డు పనులు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం యలమంచిలి గ్రావెల్ రోడ్డుపనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు పనులను ఎంపిపి వాన గోపి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యతగా ఉండాలని సూచించారు. వీలైనంత త్వరగా పనిలను పూర్తి చేయాలన్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి వాన శ్రీను, కరవంజ సర్పంచ్ నేతాజీ, పలువురు నాయకులు ఉన్నారు.

3 నెలలుగా రేషన్ ఇవ్వడం లేదంటూ నిరసన

విశాలాంధ్ర - సంత బొమ్మాళి : గత 3 నెలలుగా ప్రభుత్వం ఇస్తున్న రెషన్ సరుకులు ఎం డి ఎం ఆపరేటర్ ఇవ్వడం లేదని నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం సైతం చాలిచాలని రేషన్‌ను సూరాడ వానిపేట తీసుకుని వచ్చారు. అందులో ప్రభుత్వం పరంగా నియమించిన ఆపరేటర్ రాకుండా, వేరే అబ్బాయిని పంపంచారంటూ వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు.

పంట ల్లో గ్రోత్ ప్రమోటర్‌గా ' మీనామృతం '

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మండలం శింగుపురం యూనిట్ ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సిబ్బంది రైతులతో సింగుపురం, కరజాడ, పల్లివలస గ్రామాల్లో మీనామృతం అనే ద్రావణాన్ని చేయించారు. దీనినే చేప బెల్లం ద్రావణం అని కూడా అంటారు. సిబ్బంది ఈశ్వర్, శివశంకర్ మాట్లాడుతూ ఈ మీనామృతాన్ని చేప వ్యర్థాలు, బెల్లాన్ని ఉపయోగించి తయారు చేసుకుంటారని ఇది పంటలకు మంచి వృద్ధి ద్రావకంగా పనిచేస్తుందని తెలిపారు. దీనిని పంటపై పిచికారి చేయడం వలన పంట యొక్క నాణ్యత పరిమాణం పెరిగి దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైంది కనుక వరి పంటలో మంచి గ్రోత్ ప్రమోటర్ గా ఇది పనిచేస్తుందని ఈ మీనామృతం ఆరు నెలల వరకు నిల్వ ఉంచుకోవచ్చుని అన్నారు. రైతులు ప్రకృతి సాగు పద్ధతిలో పంట ఎదుగుదల మరియు దిగుబడులకు అవసరమైన ద్రావణాలు మరియు కషాయాలను తమ వద్ద సులువుగా తయారు చేసుకొని పంటలకు ఉపయోగిస్తే మెరుగైన ఫలితాలను పొందవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షయ పాత్ర కేంద్రీకృత వంటశాలకు ఐఎస్‌వో సర్టిఫికేట్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : సింగుపురంలో గల అక్షయ పాత్ర ఫౌండేషన్ కేంద్రీకృత వంటశాలకు ఐఎస్‌వో 22000:2018 సర్టిఫికేట్ గుర్తింపు లభించిందని సింగుపురం అక్షయ పాత్ర వంటశాల ఆపరేషన్స్ హెడ పి.వెంకటరాజు తెలిపారు. సంస్థ అందిస్తున్న సేవలకు ఇది గొప్ప మైలు రాయి అని ఈ వంటశాల నుంచి జగనన్న గోరుముద్ద అనగా ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకాన్ని భారత ప్రభుత్వం మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో శ్రీకాకుళం గ్రామీణ, గార, ఆమదాలవలస మండలాల్లో 309 పాఠశాలలు, 26500 మంది పిల్లలకు ప్రతిరోజూ అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సురక్షితంగా, పరిశుభ్రంగా ఉండేలా తయారు చేయడం జరుగుతుంది. ధృవీకరణ మూల్యాంకన ప్రక్రియలో నాణ్యత నిర్వహణ వ్యవస్థ అభివృద్ధి, నిర్వహణ వ్యవస్థ డాక్యుమెంటేషన్ సమీక్ష, ఆడిట్ మరియు ప్రాథమిక అంచనాలు ఉన్నాయి. సింగుపురం వంటశాల భోజనం తయారు చేయడం మరియు సరఫరా చేయడం లో ఏ విధమైన సమస్యలు లేకుండా నిర్వహించడంలో చాలా విజయవంతంగా నిర్వహించడం చే ఐఎస్‌వో గుర్తింపు లభించిందన్నారు. నాణ్యత, భద్రత, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక బాధ్యత వంటి పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో కంపెనీలకు సహాయం చేయడానికి అధిక నాణ్యత సేవలను అందించడంలో, టెస్టింగ్, ఇన్స్పెక్షన్ మరియు సర్టిఫికేషన్లో గ్లోబల్ లీడర్ అయిన ఎల్ఆర్‌క్యూ ఏ - ప్రామాణిక అవసరాలకు అనుగుణంగా వారు ఆడిట్ నిర్వహించి ఇసాబ్ గుర్తింపును అందచేయడం జరిగిందన్నారు. అక్షయపాత్ర ప్రెసిడెంట్ డాక్టర్ భక్తదాస దాసు మాట్లాడుతూ "ఈ సర్టిఫికేషన్ వంటశాలకు గొప్ప విజయం. భగవంతుని ఆశీర్వాదం మరియు వంటగది సిబ్బంది కృషి కారణంగా ఇది జరిగిందని, పోషకాహారం మరియు పరిశుభ్రత పరంగా పిల్లలకు అక్షయపాత్ర ఆహారం ఉత్తమమైన ఆహారాలలో ఒకటి అని ఈ ధృవీకరణ రుజువు చేస్తుందన్నారు. తమకు మద్దతుగా నిలిచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేంద్రీకృత వంటగది నిర్మాణానికి నిధులు సమకూర్చినందుకు ఆరోబిందో ఫార్మా లిమిటెడ్ వారికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

విశాలాంధ్ర - రణస్థలం : శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం జరిగే చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా దినపత్రికల పఠనం, వాళ్లకు నచ్చిన కథలను, జాతీయ నాయకుల జీవిత చరిత్రను చదివించడం జరిగింది. తదనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణతో కూడిన విద్యను, మంచి చేతి రాతను, మెదడుకు పదును పెట్టడం వంటివి జరుగుతుంది.

కిడ్నీ బాధితురాలకి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని వరక గ్రామానికి చెందిన ఎస్ జానకి గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో కొత్త వరక గ్రామాభివృద్ధి సంఘం సభ్యులు స్పందించి ఆదివారం కిడ్నీ బాధితురాలు జానకికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అంద జేశారు.మరి కొంత మంది దాతలు స్పందించి జానకిని ఆదుకొని ఆర్థిక సహాయం అందజేయాలని కొత్తవరక గ్రామ అభివృద్ధి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు కోరారు.

ప్రజల సమస్యలపై ప్రజానాట్యమండలి పోరాడుతుంది

విశాలాంధ్ర - టెక్కలి : ధరలు పైన, రైతాంగ సమస్యలు, వర్తమాన రాజకీయ అంశాల పై, ప్రజల సమస్యలపై ప్రజానాట్యమండలి పోరాడుతుందని మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ అన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో బిఎస్ అండ్ జెఆర్ స్కూల్లో ఆదివారం కళాకారుల శిక్షణ శిబిరంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన కళాకారులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని ఈ శిబిరంలో పాటలు, డప్పులు కొట్టడం నేర్చుకున్నారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ. పద్మనాభ రావు ప్రజానాట్యమండలి చేస్తున్న కృషి గురించి మాట్లాడుతూ పిల్లలకు చదువు పట్ల అవగాహన కలిగించే విధంగా మీ కళారూపాలు ఉండాలని సూచించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ప్రజా పోరాటాలు శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ప్రజానాట్య మండల దళాలు కదిలి ప్రజలను చైతన్యం చేయాలని కళాకారులకు ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ వైకుంఠ రావు, సీనియర్ నాయకులు ఎన్.చంద్రమ్మ, జన విజ్ఞాన నాయకులు ఆర్.కామేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యాయులు జి.రమణ, బి.వాసు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మహా గొప్పదానం : డాక్టర్ గొలివి

విశాలాంధ్ర - ఆమదాలవలస : అన్నింటికంటే రక్తదానం మహా గొప్పది అని డాక్టర్ గోలి మోహన్ అన్నారు. ఆదివారం కృతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ గోలివి హాస్పిటల్ వారి సహకారంతో మెగా రక్తదానం శిబిరం స్థానిక ఎస్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు 70 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ ఒకరు అందించిన రక్తంతో నాలుగు ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొలివి మోహన్ రావు, చిన్న పిల్లల డాక్టర్ కుర్మాన వినోద్ కుమార్ డాక్టర్ పి తాతయ్యలు, డాక్టర్ సిహెచ్ సుధాకర్, సీపాన హేమ మోహన్, కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్నూ, బగాది వెంకట్, వాయుపుత్రా జిమ్ కోచ్. శ్రీనివాసరావు, బగాది నేతాజీ. వి.లక్ష్మణరావు. హరీష్, తదితర యువకులు పాల్గొన్నారు. ముందుగా రక్తదానం చేసిన యువతకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను వైద్యులు అందించారు.

జీడిపంటకు మద్దతు ధర ప్రకటించాలి : రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల

విశాలాంధ్ర - పలాస : జీడి పంటకు మద్దతు ధర ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహనరావు లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీడికి మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ చేపట్టిన జీప్ యాత్ర 3వ రోజుకు చేరుకుంది. ఆదివారం పలాస మండలం లోత్తూరు, గరుడభద్ర, మర్రిపాడు, మామిడిపల్లి, బొడ్డపాడు, మాకన్నపల్లి, రంగోయి, కొండపల్లి, ఒంకులూరు, మెట్టూరు, గదూరు గ్రామాలలో ప్రచార సభలు జరిగాయి. జాతకు గ్రామాల్లో అపూర్వమైన ఆదరణ లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిట్టుబాటు ధరపై జిల్లాలో ఉండే మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, స్పీకర్ తమ్మినేని సీతారాం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జీడి సమస్య పై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీడిపప్పు ధర రోజురోజుకీ పెరుగుతుంటే జీడి పిక్క ధర రోజురోజుకు తగ్గిపోవడం దారుణమన్నారు. జీడి పిక్కల ధర గతంలో రూ. 14 వేలు ధర పలికితే నేడు రూ. 7 వేలుకు ధర పడిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అండతో జీడి యజమానులు రైతాంగాన్ని తీవ్రంగా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు .రాష్ట్ర ప్రభుత్వం విత్తనం నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పి నేడు జీడి రైతులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. జీడిపిక్కలు ఎందుకు ఆర్‌బికేలు ద్వారా కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. 80 కేజీలు జీడి పిక్కలు బస్తాకు 16 వేల రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జీడి పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, జీడి రైతులకు బ్యాంకులు ద్వారా రుణాలు మంజూరు చేయాలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీడిపంటకు మద్దతు ధర ప్రకటించే వరకు రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జూలై 18వ తేదీన కాశీబుగ్గ సంత మైదానంలో జరిగిన మహా ధర్నాలో అత్యధిక మంది జీడి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జాతకు ముందు కళాకారులు పాటలు, ప్రదర్శన రూపంతో జీడిపెక్కల సమస్యలను వివరిస్తూ పాటలు పాడడం చూపరులను ఆ కట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో కె.హేమ సూధనరావు, తమ్మినాన. భాస్కరరావు, కొర్నాన. బాలాజిరావు, తెప్ప. లక్ష్మణరావు పాల్గొన్నారు.

మేధస్సును పెంచే క్రీడ చెస్ : మంత్రి ధర్మాన

విశాలాంధ్ర - అరసవల్లి : న్యూ సెంట్రల్ స్కూల్ లో ఏపీ చెస్ అసోసియేషన్ ఓపెన్ టోర్నమెంట్ (జననాయక్ చౌదరి సత్య నారాయణ ట్రోఫీ) కు ముఖ్య అతిథిగా రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరయ్యారు. నిర్వాహకులు చెస్ అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళంను, కార్తికేయ స్పోర్ట్స్ ట్రస్ట్,చౌదరి సత్య నారాయణ ట్రస్ట్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో చెస్ ఆడే పిల్లల ప్రమాణాలు పెరిగాయని అన్నారు. ఇందుకు కారణం అయిన ప్రతి ఒక్కరినీ ముఖ్యంగా చౌదరి సతీశ్, భీమారావును అభినందిస్తున్నానని చెప్పారు. రేపటి పౌరులు ఈ క్రీడలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. చెస్ కారణంగా భవిష్యత్తులో మరింతగా మేధస్సు వికసిస్తుందని అన్నారు. టోర్నమెంట్ లో పాల్గొన్న వారికి అలానే విజేతలకూ ఆయన శుభాభినందనలు తెలిపారు. ఈ ప్రాంతానికి గౌరవం తెచ్చే విధంగా ఇక్కడి పిల్లలు రాణించాలని కోరారు. నేషనల్స్ స్థాయిలో పోటీలు నిర్వహిస్తే తప్పక సహకరిస్తామని అన్నారు.

చేప- బెల్లం ద్రావణంతో పంటలో అధిక దిగుబడులు సాధ్యం

విశాలాంధ్ర - గార : మండలం సతివాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో మీనామృతం అనే ద్రావణాన్ని తయారు చేయించారు. సిబ్బంది గణమ్మ మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో భాగంగా ఈ ద్రావణాన్ని గ్రామంలో తయారు చేయించామని, దీని తయారీలో చేపలు వ్యర్థాలు మరియు బెల్లాన్ని ఉపయోగిస్తారు. ఈ ద్రావణం పంటపై పిచికారి చేయడం వలన పంట యొక్క ఎదుగుదల మరియు దిగుబడితో పాటుగా నాణ్యమైన పంట అనేది వస్తుందని తెలిపారు. మీనామృతం ఆరు నెలల వరకు నిల్వ ఉంటుందన్నారు.. ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంటకు అవసరమైన కషాయాలు మరియు ద్రావణాల తయారీని మా సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి తెలియజేస్తున్నారని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారుల తీరు సరికాదు

- ఉద్యోగుల సమస్యల మీద ఉమ్మడి పోరు
- ఎస్టీ యూ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో జూన్ నెలలో ఉపాధ్యాయ బదిలీలు అస్తవ్యస్తంగా గందరగోళంగా జరగాయని, బదిలీల ప్రక్రియ పూర్తయి రెండు నెలలు కావస్తున్న నేటికీ కూడా జిల్లాలో వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించని పరిస్థితి దాపురించింది వారి సమస్యల పరిష్కారం లో ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్టీ యూ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పెడాడ ప్రభాకరరావు అన్నారు. మూడు వారాల క్రితం జిల్లా స్పందన కార్యక్రమంలో బదిలీల్లో జరిగిన అవకతవకలుపై ఫిర్యాదు చేశామని ఆ ఫిర్యాదులకు ఇంతవరకు స్పందన లేదని, కొన్ని ఫిర్యాదులకు అసంబద్ధ సమాధానాలు జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చారని వాటిని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని ఆయన అన్నారు. స్థానిక రామలక్ష్మణ కూడలి లో గల కామ్రేడ్. ఎస్ఆర్ దాసరి క్రాంతి భవన్ లో పడాల తమ్మినాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు గతంలో ఎన్నడూ లేని విధంగా వందల సంఖ్యలో అవకతవకలు, అక్రమ బదిలీలు చేసిన తీరు బాధాకరం అని, బదిలీ అనంతర సమస్యలు పరిష్క రించాలంటూ అన్ని స్థాయిల్లోనూ ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ఉన్నతాధికారులు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కార్యచరణ చేయకపోవడం చాలా బాధాకరమనన్నారు. నెలసరి జీతాలపై ఆధారపడే వేతన జీవుల ఆవేదన పట్టించుకోకపోవడం విచారకరమని, ఇప్పటికైనా జిల్లాలో బదిలీల అనంతరం చేయాల్సిన రీఅపోర్షన్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసి ఈనెల అయినా జీతాల అందేలా చూడాలని అందుకు సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఎస్టీయూ డిమాండ్ చేస్తుందన్నారు. మరో నెల జీతాలు అందకపోతే ఉపాధ్యాయుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంటుందన్న అంశాన్ని అధికారులకు గుర్తు చేస్తున్నామన్నారు. ఇంకా ఈ సమస్య పట్ల పరిష్కారం దిశగా అధికారులు చర్యలు చేపట్టకపోతే కలిసొచ్చిన సంఘాలతో ప్రత్యక్ష కార్యాచరణ ఎస్టియు రూపొందిస్తుందని కార్యవర్గం తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఎస్టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ మూర్తి మాట్లాడుతూ మాఫియా కేంద్రంలా విశాఖ ఆర్జెడి కార్యాలయం తయారైందని బదిలీల ప్రక్రియలో అసంబద్దాలు, అవకతవకలు ఏమైనా జరిగి ఉంటే నష్టపోయిన ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రాప్తికి ఆర్జేడికి ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందనీ నిబంధనల ప్రాప్తికి జిల్లా నుండి సుమారు నాలుగు వందలమంది ఉపాధ్యాయులు విశాఖపట్నం విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకుల వారికి జిమెయిల్ ద్వారా వారి అభ్యర్థనలు రిజిస్టర్ చేసినప్పటికీ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి కొందరు ఆర్జెడి కార్యాలయంలో మేనేజ్ చేస్తూ గ్రీవెన్స్ బయట పెట్టకుండా నేటి వరకు స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యానికి జాప్యానికి అధికారులే కారణం అవుతున్నారన్నారు, ఆర్జెడి గ్రీవెన్సెస్ కు పరిష్కారాలు చూపించకపోతే చట్టపరంగా ఆర్జెడి మెయిల్ ఐడికు సెండ్ చేసిన మెయిల్స్ వివరాలను త్వరలోనే కోర్టు ద్వారా సవాలు చేస్తామన్నారు. మెయిల్ చేసిన గ్రీవెన్స్ ఆర్ జె డి మెయిలుకు రాలేదనడం హాస్యాస్పదమన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రివర్సన్ ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం కాదని, బాధిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయినంతవరకు ఎస్టియు పోరాడుతుందని ఈ పోరాటానికి జిల్లాలో ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తేజేశ్వరరావు రమణమూర్తి, రామారావు, శ్రీధర్, శ్రీను, రమణ, రాజు, సన్యాసిరావు, రమేష్, రామ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆరాచకాలు తెలుపేందుకే బస్ యాత్ర

రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శిరీష

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గ బస్సు యాత్రను ఆదివారం పలాస టీడీపీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు తెలిపేందుకు ఈ బస్సు యాత్ర చేపడుతున్నా మన్నారు. ఈ బస్సు యాత్రకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు, టిడిపి నేత కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎమ్మెల్యే అశోక్ లతో పాటు నియోజకవర్గంలో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. పలాస నియోజకవర్గ టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర లో భాగంగా వజ్రపు కొత్తూరు మండలం బెండి గేటు సమీపంలో నిర్మించిన హుద్ హుద్ ఇల్ల సముదాయం వద్ద టిడిపి మహిళా నేత గౌతు శిరీష, టిడిపి నేతలతో కలిసి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో హుదూద్ తుఫాన్ బాధితులకు నిర్మించిన ఇళ్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షపూరిత రాజకీయాలతో బాధితులకు ఇల్లు ఇవ్వకుండా నాలుగేళ్లగా కాలయాపన చేయడంతో.... ప్రస్తుతం ఇల్లు శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయి. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఇల్లు అందజేస్తామని తెలిపారు. పలాస నియోజకవర్గ టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర లో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం బెండి గేటు సమీపంలో నిర్మించిన హుద్ హుద్ ఇల్ల సముదాయం వద్ద టిడిపి మహిళా నేత గౌతు శిరీష, టీడీపీ నేతలతో కలిసి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో హుదూద్ తుఫాన్ బాధితులకు నిర్మించిన ఇళ్లను వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కక్షపూరిత రాజకీయాలతో బాధితులకు ఇల్లు ఇవ్వకుండా నాలుగేళ్లగా కాలయాపన చేయడంతో ప్రస్తుతం ఇల్లు శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయి. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఇల్లు అందజేస్తామని తెలిపారు. పలాస నియోజకవర్గ టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం బెండి గేటు సమీపంలో నిర్మించిన హుద్ హుద్ ఇల్ల సముదాయం వద్ద టిడిపి మహిళా నేత గౌతు శిరీష, టీడీపీ నేతలతో కలిసి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ హయాంలో హుదూద్ తుఫాన్ బాధితులకు నిర్మించిన ఇళ్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షపూరిత రాజకీయాలతో బాధితులకు ఇల్లు ఇవ్వకుండా నాలుగేళ్లగా కాలయాపన చేయడంతో ప్రస్తుతం ఇల్లు శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయి. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఇల్లు అందజేస్తామని తెలిపారు.

ఏదో ఒక పేరుతో బాదేద్దాం !

-నెలకునెలకు పెరుగుతున్న విద్యుత్ చార్జీలు

- బిల్లు చెల్లింపు ఆలస్యం అయిత్ రూ. 100 నుంచి రూ. 150కి పెంపు

- రెండేళ్ల క్రితం డిస్కంలకు నష్టం వస్తే ఇప్పుడు వినియోగదారునిపై రుద్దడం న్యాయమా!



విశాలాంధ్ర- కోటబొమ్మాళి: విద్యుత్ వినియోగదారులపై ప్రతినెల ఏదో ఒక పేరుతో అదనపు భారం వేస్తూనే ఉంది. ప్రభుత్వ బాదుడికి బ్రేకులు లేకుండా పోవడంతో పేద, మధ్య తరగతి వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బిల్లు చెల్లింపుల్లో జాప్యం జరిగితే ఇప్పటివరకు రూ.100 లు పెనాల్టీ వసూలు చేసేవారు. తాజాగా రూ. 100 నుంచి రూ.150లకు పెంచారు. నెలనెలా వస్తున్న బిల్లును చూసి ప్రతి వినియోగదారుడు షాక్కు గురవు తున్నారు. ఇప్పటికే స్థిర ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్తు సుంకం, ట్రూ అప్ ఛార్జీలు, ఇంధనం, విద్యుత్తు కొనుగోలు ఖర్చు సర్దుబాటు (ఎఫ్ పిపీసీఏ) ఇలా ప్రతినెల రకరకాల సర్దుబాటు చార్జీలు రావడంతో వినియోగ దారులు షాక్ నుంచి తేరుకోలేక పోతున్నారు. ప్రతీ నెల పెరుగుతున్న విద్యుత్ బిల్లులతో వినియోగ దారుడు బెంబేలెత్తి పోతున్నారు. పెరుగుతున్న విద్యుత్ చార్జీలతో ఏం చేయాలో తెలియక వినియోగ దారులు తలలు పట్టుకుంటున్నారు. గత నెలకు సంబంధించి బిల్లు కట్టమంటే చెల్లిస్తాం కానీ రెండేళ్ల క్రితం డిస్కంలకు వచ్చిన నష్టాలను ఇప్పుడు చెల్లించమంటే ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం విద్యుత్తు బిల్లులు చూసి వినియోగ దారులు ఎవరో వాడుకున్న కరెంటుకు ఇప్పుడు మేము కష్టాలు అనుభ విస్తున్నాం అంటూ అద్దెకుంటున్న వారు ఏకరవు పెడుతున్నారు. ఈ నెలలోనైనా బిల్లులు తగ్గుతాయని కొందరు వినియోగ దారులు ఆశించారు. కానీ జూలై బిల్లులలో కూడా ప్రభుత్వం తమను మోసగించి దొడ్డి దారిన భారాలు వేస్తోందని ఆగ్రహిస్తున్నారు. ఈ నెలలో పెనాల్టీ అదనంగా రూ. 50 పెంచడంతో వినియోగ దారులు ఆందోళనకు గురవుతున్నారు. అప్పట్లో అధికంగా వాడితే ఇప్పుడు ఆ భారాన్ని మోయాల్సిందే. ప్రస్తుతం తక్కువ వాడినా ఫలితం ఉండదు. ఇప్పటికే విధి స్తున్న ట్రూ అప్ చార్జీలకు తోడు మరో ఏడాదికి సంబంధించిన అదనపు మొత్తాలను తమ నెత్తిన రుద్దడ మేంటనే ప్రశ్న పేద, మధ్య తరగతి వర్గాల నుంచి వస్తోంది. ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర చేసిన జగన్ నాటి ప్ర భుత్వాన్ని విమ ర్శిస్తూ బాదుడే బాదుడు అని ప్రజలకు మాయ మాటలు చెప్పారు. పేద ప్రజలను ఉద్ధరిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ఈరోజు గత ప్రభుత్వాన్ని మరిపించే విధంగా ఎక్కడలేని కరెంటు చార్జీలు తీసుకొచ్చి జనాలు నడ్డి విరుస్తున్నాడు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించి పేద ప్రజలను కాపాడాలని వినియోగదారులు కోరుతున్నారు.

గుర్తు తెలియని యువకుని మృతి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ధనరాజ తులసమ్మ ఆలయం సమీపంలో ఓ గుర్తు తెలియని యువకుడు అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్సై రమేష్ సూచనలతో సిబ్బంది అక్కడికి చేరుకుని ఆ యువకుని స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. యువకుని పరిస్థితిని పరిశీలించిన ప్రభుత్వ వైద్యులు అతనికి వైద్య సహాయాన్ని అందించారు. అతను చికిత్స పొందుతూనే, అతని మెదడుకు రక్తనాళాల ద్వారా రక్త సరఫరా నిలిచి పోవడంతో చనిపోయినట్లు వైద్యులు స్పష్టం చేశారు. మృతునికి సంబంధించిన వివరాలు ఇంతవరకు తెలియ రాలేదని బంధువులు పోలీసు వారిని 6309990869, 089447 231337 నెంబర్ల ద్వారా సంప్రదించాలని రూరల్ ఎస్ఐ రమేష్ కోరారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రభుత్వ పథకాలు రైతులు వినియోగించుకోవాలని పాలతగాం పంచాయతీ సర్పంచ్ నక్కిట్ల అప్పన్న అన్నారు. ఆదివారం రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ఎరువులను, రైతు భరోసా కేంద్రం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో రైతులకు అవసరమైన అన్ని పథకాలు సకాలంలో అందించే ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి అట్టాడ అప్పలనాయుడు, యువ నాయకులు నక్కిట్ల నరేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జేపీసీ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆదివారం ఐ.పి.ఎం న్యూస్ కార్యాలయంలో సమావేశమై జేపీసీ(జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్) ఇచ్ఛాపురంను ఏర్పాటు చేసుకుని నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. గౌరవ సలహాదారుగా కోట రామారావు, ప్రెసిడెంట్‌గా టంకాల.రాజేష్ (ఐపిఎం న్యూస్) వైస్ ప్రెసిడెంట్‌గా దూపాన. రాజేష్ (స్టూడియో ఎన్) సెక్రెటరీగా ధర్మవరపు. సాయి (హెచ్ఎంటీవీ) ట్రెజరర్‌గా కొంచాడ. జీవన్ (ఏ1 టీవీ)లను ఎన్నుకున్నారు. గిలాయి శంకర్, ఉప్పాడ మోహన్, గుడియ గణేష్ అంబటి .కాళీ, తడక సురేష్, సునీల్, హరి తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సీనియర్ పాత్రికేయుల వద్ద సలహాలు సూచనలు తీసుకొని సమర్థంగా నిర్వహిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నిజాన్ని నిర్భయంగా వెలికితీసి వీక్షకులకి అందిస్తామని అన్నారు.

విశాఖ - భువనేశ్వర్ మధ్య వందేభారత్ ప్రారంభించాలి

రైల్వే మంత్రికి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు లేఖ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఒడిశా రాజధాని భువనేశ్వర్ తో విశాఖ పట్నాన్ని అనుసంధానం చేసే విధంగా ప్రతిష్టాత్మక సెమీ హైస్పీడ్ రైలు వందేభారత్ ఎక్స్ ప్రెస్ ను నడపాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్ కు ఆదివారం లేఖ రాశారు. భౌగోళికం, సంస్కృతి, సంప్రదాయాల పరంగా ఈ రెండు ప్రాంతాల మధ్య ఎన్నో సంబంధ, బాంధవ్యాలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే విశాఖపట్నం - భువనేశ్వర్ మధ్య విద్య, వైద్యం, వాణిజ్యం, ఇతర కారణాలతో రోజూ వేలాది మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని.. దేశవ్యాప్తంగా పరుగులు తీస్తున్న వందేభారత్ రైలును ఈ ప్రాంతానికి కేటాయించాల్సిన ప్రాధాన్యతను వివరించారు. అలాగే ఈ ప్రాంతవాసుల డిమాండ్ ను పరిగణనలోకి తీసుకుని వందేభారత్ కు శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ లో స్టాపేజీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దీని ద్వారా అటు శ్రీకాకుళం జిల్లాలోని చారిత్రాత్మక దేవాలయాల సందర్శనకు వచ్చే భక్తులకు ప్రయోజన కరంగా ఉండటంతో పాటు, ఇటు పర్యాటకాన్ని కూడా మరింత ప్రోత్సహించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

క్లాస్ మెట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : తమ క్లాస్మేట్ మృతి చెందడంతో, ఆ కుటుంబాన్ని ఆదుకునెందుకు, తోడుగా, నీడగా మేం ఉన్నామంటూ ముందుకొచ్చారు తోటి క్లాస్మేట్‌లు. బోరుభద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న తమ క్లాస్మేట్ మలగాం పంచాయతీ కారిపేట గ్రామానికి చెందిన బాలరాజు అకాల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు గృహం నిర్మాణం జరుపుతున్న ఖర్చులకు సంబంధించి 30,000 రూపాయలు తోటి క్లాస్మేట్‌లు ప్రియా పూర్ణ చంద్రరావు, రాము, యుగంధర్, గణేశ్‌లు, కుటుంబ సభ్యులుకు అంద జేశారు. అలాగే ఒక నెలకు సరిపడ్డ రేషన్ సరుకులు అందజేశారు.

కలమట రమేష్‌ను పరామర్శించిన ఎంజీఆర్

విశాలాంధ్ర - కొత్తూరు : మాజి ఎమ్మెల్యే కలమట మోహన రావు చిన్న కుమారుడు వీఆర్వో కలమట రమేష్ బాబు ఇటీవల ఇంటి మెట్లు పై ప్రమదావశాత్తు జారీ పడడంతో స్వల్ప గాయాలయ్యాయి ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు, సామాజిక వేత్త మామిడి గోవింద రావు ఆదివారం మాత ల వెళ్లి రమేష్ బాబును పరమర్శించారు జరిగిన సంఘటన గురించి ఎంజీఆర్ అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ పరామర్శ లో కొత్తూరు టీడీపీ నాయకులు ఎద్దు దాసు నాయుడు ,ఆపార్టీ నాయకులు బిల్లింగి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మరువాలో మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయతీ, ఎం మరువాడ లో ఈ నెల17 న ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం జరుగుతుందని సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు తెలి పారు. ఉదయం 9 గంటల నుంచి, అన్ని వ్యాధులు కు సంబంధించిన తనిఖీలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. మరువాడ పంచాయతీతో పాటు పరిసర పంచాయతీల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

సోషల్ మీడియాలో పాతపట్నం జనసేన

విశాలాంధ్ర - కొత్తూరు : సోషల్ మీడియాను ఉపయోగించడం లో పాతపట్నం నియోజకవర్గం లో జనసేన పార్టీ వెనుకబడి ఉంది. ఈ నియోజ కవర్గంలో అపార్టీ ఇంఛార్జిగా గత ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చెందిన గెదల చైతన్యా అప్పుడప్పుడు కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నారు అయితే ఈ కార్యక్రమలు జనబహుళ్యం కు చేరడానికి ఒక వేదిక ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు పాత పట్నం నియజికవర్గం లోఅధికార పార్టీ వైసీపీకి మూడు, నాలుగు వాట్సప్ గ్రూప్‌లున్నాయి అదేవిధంగా ప్రతి పక్షం తెలుగుదేశం కు కూడా వారి కార్యక్రమాలు ప్రజల కు తెలియడానికి మూడు వాట్సప్ గ్రూప్ లున్నాయి, వామపక్షాలుకు కూడా ఉన్నాయి.అయితే జనసేన పార్టీ కార్యక్రమాలు పార్టీ శ్రేణులకు గాని ప్రజలుకు గాని చేర దానికి ఒక వేదిక లేదు పాతపట్నం గత ఎన్నికల్లో జనసేన అబ్యర్థి గేదెల చైతన్యా కు అయిదు వేల ఓట్లు వచ్చాయి.. బిజెపి, కాంగ్రెస్ పార్టీల కన్నా జనసేన కు ఎక్కువ వచ్చేయి ఆ పార్టీ స్థానిక కార్యక్రమాలు, పార్టీ అధినేత పవన్కళ్యాణ్ కార్యక్రమాలు ప్రజలు కు,పార్టీ శ్రేణులు కు తెలియడానికి ఒక సోషల్ మీడియా వేదిక అవసరం. మరి జనసేన స్థానిక నేతలు డినిపై ఎలా స్పందిస్తారో చూడాలి.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - జలుమూరు : మండలంలోని శ్రీముఖలింగం లో డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా జిల్లా అంధత్వం నివారణ సంస్థ సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి రామారావు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2. గంటల వరకు ఉంటుందని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యకర్తలంతా ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కార్యకర్తలు, నాయకులు ఇప్పటినుంచే ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం అచ్చెన్నాయుడు కోటబొమ్మాళి టీడీపీ కార్యాయలంలో ఉన్నారన్న విషయం తెలుసుకన్న కార్యకర్తలు, నాయకులు జిల్లా నలుమూలలు నుంచి పెద్ద ఎత్తున ఆయన కలుసుకొని తమ సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన చేస్తుందని దీంతో ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలతో పాటు ప్రతీ కార్యకర్తకు, నాయకులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే మరో కొద్దినెలలు ఓపిక పడితే మళ్ళీ టీడీపీ అధికారంలోకి వస్తుందని అప్పటి వరకు ఈ సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని కార్యకర్తలను పిలుపు నిచ్చారు. సంతబొమ్మాళి మండలం నర్సాపురం, ఎం నర్సాపురం, రుంకుహనుమంతుపురం, కోటపాడు, బృందావనం, సంతబొమ్మాళి, అంట్లవరం, ఆకాశలక్కవరం, పాలతలగాం, టెక్కలి, లింగాలవలస, సౌడాం, రేగులపాడు, కిష్టుపురం, పట్టుపురం, కురుడు, ఎరకయ్యపేట, రామేశ్వరం గ్రామాలకు చెందిన నాయకుల, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నాయకులు అచ్చెన్నాయుడును కలిసి తమ సమస్యలు తెలియజేశారు. అలాగే నందిగాం మండలం భోరుభద్ర గ్రామానికి చెందిన దడియాల హేమచలం, దడియాల నవీన్ తదితర నాయకులు అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్ళపాడు గ్రామానికి చెందిన టెక్కలి నియోజకవర్గ తెలుగుయువత ఆర్గనైజర్ కార్యదర్శి కోట సంతోష్ కుమార్ తదితరులు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు తెలియజేశారు.

అన్నక్యాంటీన్‌కు రూ. 5 వేలు వితరణ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండల కేంద్రంలోగల తెలుగుదేశం కార్యాలయం అవరణలో పేదల కోసం ఏర్పటు చేసిన అన్న క్యాంటీన్‌కు పాలతలగాం గ్రామానికి చెందిన బడే అరుణ తన తండ్రి విశ్రాంతి ఉపాధ్యాయుడు సనపల మల్లేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఆదివారం రూ. 5 వేలును వితరణగా కోటబొమ్మాళి తెలుగుదేశం కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు అందజేశారు. తన తండ్రి పుట్టిరోజు సందర్భంగా పేదప్రజలకు రూ. 5లకే భోజనం అందించే నేపధ్యంలో రూ.5లును అందజేశానని తెలిపారు. ఇలాగే ఏ శుభకార్యం జరిగినా అందరు సహాయ సహకారుల అన్న క్యాంటీనుకు అందిస్తే పేదవారికి అకలి తీర్చినవారుమవుతామని ఆయన తెలిపారు.

మండలంలో కేంద్రంలో గుక్కెడు నీటికి తహతహ

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : మండల కేంద్రంలో సారవకోటలో వేసవి కాలమే కాదు వర్షాకాలంలో కూడా తాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా సారవకోట మండల కేంద్రంలో తాగునీటి సమస్య వెంటాడుతోంది. ప్రతిరోజు తెల్లవారుజాము సూర్యోదయం ఉదయిస్తాదా లేదో గాని ఆరోగ్యాన్ని ఇచ్చే ఆరోగ్య ప్రదాతను కూడా మర్చిపోయి తాగునీరు కోసమే పాట్లు పడుతున్నటువంటి ప్రజల సమస్యలు తీర్చేది ఎవరు అని ఎదురుచూస్తున్నారు. అనేక మంది పాలకులు అనేక పార్టీలు వచ్చినప్పటికీ కనీసం గుక్కెడు నీళ్ల కూడా ఇచ్చిన మహాప్రభువు లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ లో కాదు భారతదేశంలో కూడా సమితి మండల కేంద్రమైనటువంటి సారవకోట లో నీరు లేదంటే ఇది రాజకీయ నాయకులకు ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు కాదా అని పలువురు మహిళలు విమర్శిస్తున్నారు. పిల్లలు పడుకొని లేకపోతే ముందు వారు పాఠశాలకు వెళ్లే పరిస్థితిలో అన్ని మర్చిపోయి తాగునీరే మా సాగు అన్ని హక్కులు అని చెప్పి వాళ్ల పడుతున్న బాధలు భగవంతుడికే ఎరుక. ప్రతి నాయకుడు వచ్చినప్పుడు హామీలివ్వడం తప్ప, చుక్క నీరిచ్చే నాధుడు కరవయ్యాడు. ఇప్పటికైనా అధికారులు పాలకులు పరిశీలించి న్యాయం చేయకపోతే రానున్న ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనే పరిస్థితి పాలకులకు లేకపోలేదు.

టీడీపీతోనే మహిళా సాధికారిత : దువ్వాడ లక్ష్మిబార్గవి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీతోనే మహిళ సాధికారిత సాధ్యమని విశాఖపట్నం నాత్‌జోన్‌కు చెందిన టీడీపీ మహిళనేత దువ్వాడ లక్ష్మీబార్గవి అన్నారు. అమె అదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అమె విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన తరువాత మాయమాటలతో ప్రజలకు మోసం చేస్తూ కాలం వెల్లబుచ్చారే తప్ప ఎవరికి ఒరొగింది ఏమి లేదన్నారు. డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన మాట తప్పారని, మద్య నిషేదం అటకెక్కిచారని, ఇలా అన్ని వర్గాల వారికి అన్యాయం చేస్తూ ఇంకా ఈ ముఖ్యమంత్రి యేళ్లుతన్ని ఉండాలని చూస్తున్నారని అయితే విసు చెందిన ప్రజలు త్వరలో చెద్ది చెప్పనున్నారని అమె జోష్యం చెప్పారు. రేపు రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల వారు కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ ఘన విజయం చేకూర్చలని అమె పిలుపు నిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాలో తాను పర్యటిస్తున్నానని టీడీపికి అపూర్వ ఆదరణ లభిస్తుందని అమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఈమెతో పాటు నందిగాం టీడీపీ అధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్ ఉన్నారు.

టికెట్ అసహావులు మధ్య చీలిపోయిన వైసీపీ

తాజా పాతపట్నం నియోజిక వర్గ ముఖచిత్రం

విశాలాంధ్ర - కొత్తూరు : శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గం రానున్న ఎన్నికల్లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ రెండోసారి ఆశిస్తున్నా ప్రస్తుత ఆ పార్టీ సిటింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసివరప్రసాద్ నాయుడు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ల మధ్య వైసీపీ చిలిపోయింది ఇలా పార్టీ వర్గాలు గా చిలిపోవడానికి ప్రధాన కారణం ఈ ప్రాంత రాజకీయ పరిస్థితులు పై ఎమ్మెల్యే శాంతి కి సరైనా అవగాహన లేకపోవడం, ఒక వేళ తన శ్రేయభిలాషులెవరైన చెపితే వారి మాట పట్టించుకోకపోవడం కొన్ని కారణాలైతే ముఖ్యంగా ప్రభుత్వం నియమిస్తున్న నామినేటెడ్ పదవులు విషయంలో ఎవరి సలహాలు తీసుకోకుండా ఏక పక్షంగా వ్యవహరించి తనకు నచ్చిన వారిని నియమించారు అన్న విమర్శలు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు నుండి వినిపిస్తున్నాయి నిజానికి గడప గడపకు కార్యక్రమంలో జిల్లా లో మిగతా వైసీపీ ఎమ్మెల్యే లు కన్నా ఎమ్మెల్యే రెడ్డి శాంతి . విరిగా పర్యట నలు చేశారు అయితే పార్టీలో అందర్నీ కలుపుకొని పోవడం లో ఆమె విఫలమైనారు అన్న విమర్శలు నాయి ...వీటితో నియోజి కవర్గం లోని కొందరు నేతలు ఒక్కొక్కరిగా ఎమ్మెల్యే శాంతికి దూరమైనారు ...ఆమె ఈ నియోజ కవర్గానికి స్థానికేతరాలు కావడం తో .ఇక్కడ రాజకీయాలు పై సరైన పట్టు సాధించ లేకపోయారు అని విశ్లేషకులు భావిస్తున్నారు .ఈ కారణం చేతే ఎంపీపీ వైస్ ఎంపీపీ ల ఎన్నికల్లో పార్టీతరువున నిలబెట్టడానికి సరైన అభ్యర్థులును ఎన్నుకోలేక పోయారన్న విమర్శలు వచ్చెయి ,దీనితో ఆమె బి ఫారం ఇచ్చిన అభ్యర్థులు కొన్నిమండలాల్లో ఓడి పోయారు సరిగ్గా ఇక్కడే పాతపట్నం నియోజి కవర్గం వైసీపీలో వర్గ విభేదాలు తొలిసారిగా తలెత్తేయి..ఈ విభేదాలు తరువాతే కొత్తూరు వైస్ ఎంపీపి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ఎమ్మెల్యే శాంతికి దూరమైనారు అన్ని ఉన్న తనేందుకు రానున్న ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీ చెయ్య కూడదు ? అని భావించి ముందుకు సాగారు నియోజికవర్గం లో పర్యటనలతో చెట్టేస్తున్నారు ఎమ్మెల్యే శాంతిపై నియోజ కవర్గంలో అసంతృప్తి పెరుగుతుందని భావించిన రాష్ట్రతూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ కూడా స్థానికుడు కాకపోయినా తనకు పైన పలుకుబడి ఉందని తనకూ తానూ భావించి గత కొంత కాలం గా తరుచూ పాతపట్నం నియోజిక వర్గం లో పర్యటన లు సాగిస్తున్నారు కొన్ని రోజుల క్రితం వరకు కొత్తూరు మండలం లో తనకు సరైన నేతలు దొరకాలేదు అయితే దివంగత మాజీ ఎంపీపీ గోగుల చెల్లంనాయుడు తనయుడు ఎంఎంసి మాజీ చైర్మన్ గోగుల మాధవి ప్రతినిధి గోగుల వర ప్రసాద్ నాయుడు పాతపట్నం వైసీపీ టికెట్ ఆశిస్తున్న మామిడి శ్రీకాంత్ కు మద్దత్తు తెలిపారు ఇలా సిటింగ్ కేండేట్ గా ఎమ్మెల్యేరెడ్డి శాంతి , ,స్థానిక నినాదాంతో రానున్న ఎన్నికల్లో వైసీపీ టికెట్ బలంగా టికెట్ ఆసిస్తూ నియజికవర్గం లో విరివిగా వర్యటిస్తున్న. స్థానిక నాయకులు లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు, స్థానికేతరులు ఎఎంఎల్ శాంతి..మామిడి శ్రీకాంత్ లమద్య పాతపట్నం నియోజకవర్గం లో అధికార పార్టీ వైసీపీ మూడు వర్గాలుగా మారింది తాను స్థానికుడిని టికెట్ తనకే వస్తుందన్న నమ్మకం లోతుగెడ్డ లో కనిపిస్తుంది ఎమ్మెల్యే గా ఉన్నా సిటింగ్ అబ్యర్థి ని టికెట్ తనకె నని రెడ్డి శాంతి తన అనుచరులు కు చెప్తున్నారు సిటింగ్ అభ్యర్థి కి కాక పోతే తనకు టికెట్ వచ్చే అవకాశం ఉందని మామిడి శ్రీకాంత్ తన అనుచరులు కు చెప్తున్నారు ఇందులో ఇద్దరు స్థానికేతారులు స్థానిక లు ఒక్క లోతుగెడ్డ మాత్రమే అతనికే టికెట్ అని ఆయన అనుచరులు. చెప్పుకొస్తున్నారు ఇక ఇవన్నీ ఒకలైతే విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు స్థానికులు ప్రస్తుతం ఇండిపెండెంట్‌గా ఉన్నారు ఆయన కూడా పాతపట్నం వైసీపీ టికెట్ ఆశిస్తున్నారు. జిల్లా వైసిపి పెద్దలు. మంత్రి ధర్మాన ప్రసాద్ రావు అపార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌లను తరుచూ కలుస్తున్నారు ఇన్ని పరిణామాలు మధ్య ..మరి రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయం ఎలా ఉంటుందో ? వేచి చూడాలి మరి.